క్లుప్తంగా

నేడు ఎస్టీ కమిషన్ సభ్యుడు రాక

టెక్కలి: జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు అనంతనాయక్ మంగళవారం జిల్లాలో పర్యటించనున్నారు. ఈయన పర్యటనను జయప్రదం చేయాలని జాతీయ గిరిజన సమైఖ్య ఏపీ కార్యదర్శి జి.రమణమూర్తి సోమవారం ఓ ప్రకటనలో కోరారు. టెక్కలి, మెళియాపుట్టి, పాతపట్నం మండలాల్లో పర్యటిస్తారని చెప్పారు. గిరిజనులు వారి సమస్యలను విన్నవించుకోవచ్చునని చెప్పారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన

ఇచ్ఛాపురం రూరల్: మండపల్లి గ్రామంలోని గాంధీ విగ్రహం దరి నుంచి చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు సర్పంచ్ పిట్ట శశిరేఖ సోమవారం శంకుస్థాపన చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.5 లక్షలతో రోడ్డు నిర్మాణం చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పిట్ట మామయ్యరెడ్డి, మోహన్‌దాస్, పేరయ్య, వల్లభరావు, బాబూరావు, జోగారావు పాల్గొన్నారు.

సేంద్రియ కూరగాయలతో ఆరోగ్యం

కంచిలి: సేంద్రియ పద్ధతిలో పండించిన కూరగాయలతో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతోందని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. కంచిలి మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించిన కూరగాయల విక్రయ స్టాల్‌ను సోమవారం సందర్శించారు. పరిశీలనలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డు కేశవపాత్రో ఉన్నారు.

సికిల్ సెల్ ఎనీమియాపై అవగాహన



ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

టెక్కలి: సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని లింగాలవలస పీహెచ్‌సీ వైద్య సిబ్బంది సూచించారు. అవగాహనతోనే జీవన నాణ్యతను మరింత మెరుగు పరచుకోవచ్చునని చెప్పారు. సికిల్ సెల్ ఎనిమీయా వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనారోగ్య సమస్యలు ఉంటే వైద్య సిబ్బందిని సంప్రదించాలన్నారు.

విద్యార్థులు కళల్లో రాణించాలి

ఇచ్ఛాపురం రూరల్: చదువుతో పాటు విద్యార్థులు తమకు ఇష్టమైన కళారంగంలో రాణించాలని వైఎస్సార్‌సీపీ జిల్లా కల్చరల్ వింగ్ జాయింట్ సెక్రటరీ, నంది అవార్డు గ్రహీత తిప్పన ధనుంజయరెడ్డి అన్నారు. పి.శాసనాం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో సోమవారం నిర్వహించిన ఆత్మీయ సత్కారంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, సర్పంచ్ కారంగి త్రినాథ్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఎ.చిరంజీవిరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సక్రమంగా సంక్షేమ పథకాలు అమలు

- మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ దేవదాస్‌రెడ్డి

కంచిలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పరిపాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో ఎం.ఈశ్వరరావు ఆధ్వర్యంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశం సోమవారం జరిగింది. వివిధ శాఖల పద్దులను సంబంధిత అధికారులు చదివి వినిపించగా, వాటిని సభ్యులు సమీక్షించారు. మండలంలో ఇప్పటివరకు 4,312 బస్తాల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు మండల వ్యవసాయాధికారి బి.ధనుంజయ తెలిపారు. మకరాంపురం సచివాలయం పరిధిలో 'జగనన్న ఆరోగ్య సురక్ష -2 శిబిరాన్ని మంగళవారం నిర్వహించనున్నట్లు మఠం సరియాపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారిణి హరిత తెలిపారు. తహసీల్దార్ ఎస్.హైమావతి పాల్గొన్నారు.

వైశ్య సంఘం సభ్యులు ఆర్థిక సాయం

కాశీబుగ్గ: పలాసలోని కోమటివీధికి చెందిన డోకి విశ్వనాథం అనారోగ్యంతో మంచానికి పరిమితమయ్యారు. ఆయన భార్య లక్ష్మికి బ్రెయిన్‌స్ట్రోక్ రావడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న కాశీబుగ్గ వైశ్య సంఘం సభ్యులు బాధితుడ్ని సోమవారం పరామర్శించారు. చందాల ద్వారా 36,300 రూపాయలు సేకరించారు. ఈ మొత్తాన్ని బాధితుడుకి అందజేశారు. సంఘం అధ్యక్షులు కోట్ని విజయకుమార్, పెద్దలు బెల్లాల నరసింగరావు, పెంట శ్రీను, బోయిన విజయ ఉన్నారు.

అభివృద్ధే ధ్యేయం

సంతబొమ్మాళి: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీటీసీ సభ్యులు పాల వసంత రెడ్డి అన్నారు. వడ్డితాండ్ర గ్రామంలోని జగన్నాథస్వామి ఆలయం ప్రాంగణంలో రూ. 1.50 లక్షల జెడ్పీటీసీ నిధులతో చేపట్టనున్న మంచి నీటి బోరు ఏర్పాటు పనులకు సోమవారం భూమి పూజ చేశారు.

తప్పులను సరిచేస్తాం

కోటబొమ్మాళి: జగనన్న శాశ్వత భూహక్కు సర్వే పూర్తయిన గ్రామాల్లో రైతుల పాస్ పుస్తకాల్లో రైతు వివరాలు తప్పుగా నమోదైతే సరిచేస్తామని టెక్కలి సబ్‌కలెక్టర్ నూరుల్ కమర్ అన్నారు. జర్జంగి పంచాయతీ గుంజిలోవ గ్రామంలో జగనన్న శాశ్వత భూహక్కుసర్వే పూర్తయిన సందర్భంగా గ్రామంలో పాస్ పుస్తకాలపై సోమవారం సమీక్ష నిర్వహించారు.

అందుబాటులో ప్రజా వైద్యం

- పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు
- అర్బన్ హెల్త్ సెంటర్లలో మౌలిక వసతులు

ప్రజారోగ్యానికి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. ఇందులో భాగంగా పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా ప్రత్యేక దృష్టిని సారించింది. 50 వేల నుంచి లక్ష జనాభాకు చేరువ అవుతున్న టువంటి సెకెండ్ గ్రేడ్ మున్సిపాలిటీలకు మూడు అర్బన్ హెల్త్ సెంటర్లను మంజూరు చేసింది. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీకి కూడా మూడు హెల్త్ సెంటర్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ప్రస్తుతం వీటిని ప్రైవేటు భవనాల్లో నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నారు.

–కాశీబుగ్గ





మొగిలిపాడు వద్ద ప్రారంభానికి సిద్ధంగా ఉన్న అర్బన హెల్త్‌సెంటర్ భవనం

ప్రారంభానికి భవనాలు సిద్ధం

పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలోని మూడు అర్బన్ హెల్త్ సెంటర్లకు మంజూరైన భవనాల నిర్మాణాలు జోరుగా జరుగుతున్నాయి. ఒక్కో భవనాన్ని 80 లక్షల రూపాయలతో నిర్మిస్తున్నారు. వాటిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారు. 19వవార్డు సూదికొండ ప్రాంతంలో, ఒకటో వార్డు మొగిలిపాడు గ్రామంలో హైవే పక్కనే, రామక్రిష్టాపురం రెవిన్యూ పరిధిలో ఉన్నటువంటి ఆఫ్‌షోర్ కాలనీ సమీపంలో అర్బన్ హెల్త్‌సెంటర్‌ను నిర్మించారు. కొద్ది రోజుల్లోనే మూడూ యూహెచ్‌సీల నూతన భవనాలు అందుబాటులోకి రానున్నాయి.

గిరిజనులకు ఉపయోగకరం



కోసంగిపురం కూడలి సమీపంలో నిర్మించిన అర్బన్ హెల్త్‌సెంటర్‌తో జగనన్న కాలనీలో గిరిజన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందనున్నాయి. కొయ్యదూరు, రామరాయి, రామక్రిష్టాపురం, కోసంగిపురం, పెంటిపద్ర పరిసర ప్రాంతాలకు ఎంతోమేలు జరుగుతుంది.

–సవర సోమేశ్వరరావు, కొయ్యదూరు

పరిస్థితి మారింది



ఇప్పటి వరకూ వైద్య సేవల కోసం పలాస ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిపై ప్రజలు ఆధార పడేవారు. మంత్రి సీదిరి అప్పలరాజు, మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు ఆధ్వర్యంలో సెకెండ్ గ్రేడ్ మున్సిపాలిటీగా స్థాయి పెరిగింది. దీంతో ఒక్కసారిగా మూడు యూహెచ్‌సీలు మంజూరయ్యాయి. అలాగే రూ.50 కోట్లతో కిడ్నీ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటైంది. దీంతో వైద్య సేవల విషయంలో పరిస్థితి మారింది.

–వల్లభ వైకుంఠరావు, నెమలినారాయణపురం



పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ	వార్డులు 31	సచివాలయాలు: 16 / అర్బన్ హెల్త్‌సెంటర్లు: 3	జనాభా 75 నుంచి లక్ష మంది

ఊరూరా పింఛన్ల పండుగ

సామాజిక పింఛన్ల పంపిణీ ప్రక్రియ ఊరూరా ఉత్సాహంగా సాగుతోంది. సోమవారం జరిగిన పింఛన్ల పంపిణీలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. కొత్త పింఛన్లు అందుకుంటున్న లబ్ధిదారులు కృతజ్ఞతగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకాలు చేశారు.



కోటబొమ్మాళి: హరిశ్చంద్రపురంలో పింఛన్లు అందజేస్తున్న సమన్వయకర్త దువ్వాడ వాణి



సంతబొమ్మాళిలో కొత్త పింఛన్లను అందజేస్తున్న టెక్కలి సమన్వయకర్త దువ్వాడ వాణి, కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి



ఇచ్ఛాపురం: ఆరో వార్డులో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న పింఛన్‌దారులు



మందస: పాత్తంగిలో టీడీపీ నాయకుడు చలపతిరావుకు పింఛను అందజేస్తున్న దృశ్యం

విశ్వకర్మ యోజనపై అవగాహన

ఇచ్ఛాపురం రూరల్: చేతి, కులవృత్తుల వారికి ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజనపై సంబంధిత లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని టెక్కలి డీఎల్‌పీవో ఇప్పిలి వెంకటరమణ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సోమవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. విశ్వకర్మ, దోబీ, నాయీ బ్రహ్మణ, కుమ్మరి, శిల్పులు, స్వర్ణకారులు, వడ్డెర, మేదర, ఉప్పరి వంటి కుల వృత్తుల వారికి అవకాశం కల్పించాలని అన్నారు. ఎన్నికలు నోటిఫికేషన్ రాకముందే ఇంటి పన్నులు వసూలు చేయాలని, గ్రామాల్లో స్వమిత్వ సర్వే వేగవంతం చేయాలన్నారు. 15వ ఆర్థిక సంఘ నిధులు ఖర్చు చేయాలని చెప్పారు.



మాట్లాడుతున్న డీఎల్‌పీవో వెంకటరమణ

సచివాలయాలతో సుపరిపాలన

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

కవిటి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసి సుపరిపాలనకు శ్రీకారం చుట్టారని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. ఆర్.బెలగాంలో రూ.40 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన గ్రామ సచివాలయ నూతన భవనాన్ని, రూ.21.80 లక్షలతో నిర్మించిన ఆర్బీకే భవనాన్ని ఎమ్మెల్సీ నర్తు రామారావు, వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త సాయిరాజ్‌తో కలిసి ఆమె సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామసచివాలయ ఉద్యోగులతో సంక్షేమ పథకాలపై చర్చించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, ఏఎంసీ చైర్మన్ నూతలపాటి బాబూరావు, వైస్ చైర్మన్ వై.నీలయ్య, స్థానిక నాయకులు మద్దిలి అన్నపూర్ణ, ఈశ్వరావు, ధూపాన నేతాజీ, బద్రి ప్రకాష్, ఎన్ని అశోక్ ఉన్నారు.



సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ విజయ, ఎమ్మెల్సీ రామారావు, సమన్వయకర్త సాయిరాజ్

హామీలన్నీ అమలు

- టెక్కలి వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దువ్వాడ వాణి
- కోటబొమ్మాళిలో 'గడప గడపకు మన ప్రభుత్వం'



బ్రోచర్లను అందజేస్తున్న సమన్వయకర్త దువ్వాడ వాణి

కోటబొమ్మాళి: గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. కోటబొమ్మాళి 1, 2 సచివాలయాల పరిధిలోని 1, 2, 3 వార్డుల్లో 'గడప గడపకు మన ప్రభుత్వం'కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలను తెలియజేశారు. చేకూరిన లబ్ధిని వివరించారు. నిరంతరం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌కు రానున్న ఎన్నికల్లో అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, వైస్ ఎంపీపీ బోయిన నాగేశ్వరరావు, సర్పంచ్‌లు కాళ్ల సంజీవరావు, సుంకరి జనార్ధనరావు, నాయకులు దువ్వాడ హైంధవి, కల్లి విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

'ఆడుదాం-ఆంధ్రా' కిట్లు పంపిణీ

కాశీబుగ్గ: మున్సిపాలిటీ 19వవార్డు సూదికొండ సచివాలయం పరిధిలోని క్రికెట్ క్రీడాకారులకు 'ఆడుదాం- ఆంధ్రా'క్రీడా కిట్లను సోమవారం పంపిణీ చేశారు. టీషర్టులు, టోపీలు, బ్యాట్‌లు, క్రికెట్ కిట్లను వైఎస్సార్‌సీపీ పట్టణ అధికార ప్రతినిధి శిష్టు గోపి, మున్సిపల్ కో-ఆప్షన్ బమ్మిడి సంతోష్, నాయకులు బగాది సింహాచలం, పైల వేణుగోపాలరావు, సచివాలయం అడ్మిన్ హనుమంతు ధర్మారావు అందజేశారు.

కంచిలి: 'ఆడుదాం-ఆంధ్రా'క్రీడాకారుల కోసం టీ షర్టులు, ఇతర కిట్లను ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి చేతులమీదుగా గ్రామసచివాలయాల సిబ్బందికి పంపిణీ చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సోమవారం నిర్వహించారు. ఎంపీడవో ఎం.ఈశ్వరరావు, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు పాల్గొన్నారు.



కాశీబుగ్గ: సూదికొండలో కిట్లను అందజేస్తున్న దృశ్యం

విజయనగరం వెళ్లి.. పింఛన్ అందజేసి..



కాంతమ్మకు పింఛను అందజేస్తున్న వలంటీర్ శ్రీనివాసరావు

కోటబొమ్మాళి: కన్నేవలస గ్రామానికి చెందిన పైడి కాంతమ్మ అనా రోగ్యంతో విజయనగరంలోని కుమారుడి వద్ద ఉంటూ చికిత్స పొందుతోంది. ఆమెకు ఈ నెలకు సంబంధించి వృద్ధాప్య పింఛన్ మంజూరైంది. దీంతో గ్రామ వలంటీరు పొండ్రేటి శ్రీనివాసరావు సోమ వారం విజయనగరం వెళ్లి కాంతమ్మకు పింఛన్ మొత్తం రూ. మూడు వేలు అందజేసి ఆదర్శంగా నిలిచారు.



కాశీబుగ్గ: పార్వతమ్మకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ జయలక్ష్మి

వంద కిలోమీటర్లు వెళ్లి..

కాశీబుగ్గ: స్థానిక మున్సిపాలిటీ 29వ వార్డుకు చెందిన రాజాం పార్వతి అనారోగ్యంతో శ్రీకాకుళం దరి రాగోలు ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. ఆమెకు ఈ నెలకు సంబంధించి వితంతు పింఛన్ మంజూరైంది. దీంతో వార్డు వలంటీర్ జయలక్ష్మి వంద కిలోమీటర్లలోని ఆస్పత్రికి సోమవారం వెళ్లి పింఛన్ మొత్తం మూడు వేల రూపాయలను పార్వతికి అందజేశారు.

పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు

పాఠశాలల్లో ముందస్తుగా నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకాయి. పాఠశాలలకు సోమవారం నుంచి పండుగ సెలవుల నేపథ్యంలో పిల్లలందరూ ఇళ్లకు బయలుదేరి వెళ్తున్నారు. దీంతో మన సంస్కృతి..సంప్రదాయాలను వారికి తెలియజేసేలా సంబరాలను నిర్వహించారు. ఇందులో భాగంగా భోగి మంటలు వేశారు. దూడూ బసవన్నల సందడి చేశాయి. పిల్లలకు ముగ్గులు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కొన్ని పాఠశాల్లో ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేశారు. సంప్రదాయ దుస్తుల్లో పిల్లలు అలరించారు.



కవిటి: భోగి మంట వద్ద పాటలు పాడుతున్న చిన్నారులు



కంచిలి: పిండి వంటల ప్రదర్శనను తిలకిస్తున్న ఎంఈవో-2 కె.చిట్టిబాబు



ఇచ్ఛాపురం రూరల్: ఫుడ్ ఫేస్టివల్‌లో తేలుకుంచి పాఠశాల విద్యార్థులు



టెక్కలి ఎంజేపీ ఏపీ బాలికల రెసిడెన్సియల్ పాఠశాలల్లో ఆకట్టుకున్న సంక్రాంతి సంబరాలు



పలాస: పెదంచల పాఠశాలలో సంప్రదాయ దుస్తులతో గ్రీన్ ఆర్మీ సభ్యులు, ఉపాధ్యాయులు, చిన్నారులు



కవిటి: సంప్రదాయ వేషధారణలో ముగ్గులపోటీలో పాల్గొన్న చిన్నారులు



కంచిలి: గోదా కల్యాణ ఘట్టం



మందస: పాత్తంగి ఎంపీయూపీ పాఠశాలలో భోగి మంట



కంచిలి: బోనాల పండుగ ఘట్టాన్ని ప్రదర్శిస్తున్న చిన్నారులు

కూలి పెంచాలని హమాలీల వినతి

మందస: కూలి పెంచాలని హమాలీలు కోరారు. ఈ మేరకు సంఘం నాయకులు మందస తహసీల్దార్ బడే పాపారావుకు సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. 2023 అక్టోబర్ 31వ తేదీతో మందస హమాలీల వేతన ఒప్పందం ముగిసిందని, అప్పటి నుంచి యాజమాన్యాలతో చర్చలు జరిగాయన్నారు. సానుకూలంగా స్పందించకపోవడంతో తప్పని పరిస్థితుల్లో హమాలీలు సమ్మె ప్రారంభించడం జరుగుతోందన్నారు. అధికారులు స్పందించి, న్యాయం చేయాలని కోరారు. సంఘం జిల్లా నాయకులు ఎస్.వల్లభ, ఎ.కృష్ణ, స్థానిక నాయకులు బి.వెంకటేష్, ఎస్.చిరంజీవి, సీఐటీయూ మండల అధ్యక్షుడు పొందర దేవేంద్ర, కోశాధికారి ఆర్.దిలీప్‌కుమార్ ఉన్నారు.

సబ్ కలెక్టర్ స్పందనకు 15 వినతులు

టెక్కలి: స్థానిక ఎన్‌టీఆర్ కాలనీలోని శివారు వీధులకు మంచినీటి కుళాయిలు వేయాలని కాలనీ వాసులు కోరారు. ఈ మేరకు టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్‌కు సోమవారం విన్నవించారు. కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 15 వినతులు అందాయి. ఇందులో భాగంగా టెక్కలి చేరవీధిలోని జగనన్న కాలనీ లేఅవుట్‌లో అర్హులైన వారికి మాత్రమే ఇంటి స్థలాలు అందజేయాలని ఎంపీటీసీ సభ్యురాలు పి.హేమలత, వార్డు సభ్యులు డి.ధర్మారావు విన్నవించారు.